# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 96 ప్రకాశం, మంగళవారం 06- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మార్కాపురం జిల్లాలో ప్రత్యేక గ్రామసభ



**క్రైమ్ కౌంటర్ న్యూస్...** పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు. అభివృద్ధికి, పెట్టుబడులకు ఇదే కీలకం. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం కలెక్టర్ శ్రీ. పి.రాజాబాబు వెల్లడి. జిల్లా సాధన స్ఫూర్తితో ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకుందాము. పరస్పరం కలిసి ముందుకు సాగుదాం : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి. మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలో ః స్వచ్ఛ సంక్రాంతి , జీ రామ్ జీ గ్రామసభ ః నిర్వహణ. పాల్గొన్న డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, జడ్పీ సీఈవో చిరంజీవి, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్థానిక అధికారులు, సర్పంచ్ . స్వాగతం పలికిన గ్రామస్తులు...

## ప్రజలకు చేరువగా ప్రభుత్వ యంత్రాంగం. మార్కాపురం కలెక్టరేట్లో మీకోసం నిర్వహణ.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....** ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు, ఇతర అధికారులు.విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం. అర్జీలు రాసేందుకు నియోజకవర్గాలవారీగా కేంద్రాలు ఏర్పాటు. ప్రజల కోసం టెంట్లు, ప్రత్యేక తాగునీటి సౌకర్యం. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అర్జీదారులు...

## ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలి! ఆర్ఎంఎస్ రామారావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఒంగోలు ఎస్ ఎల్ ఎస్ పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్.రామరావ్ పొగాకు బోర్డు-26 ను సోమవారం సందర్శించారు. అందులో భాగంగా కందుకూరు మండలంలోనికోవూరు, నరిశెట్టివారిపాలెం, పందలపాడు గ్రామాలను సందర్శించిఅక్కడ రైతుల సమావేశం లో పొగాకు ప్రధాన పంట క్యూరింగ్ పద్ధతుల పై అవగాహన కల్పించారు. సమగ్ర సస్య రక్షణ చర్యలు,ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చుఅని తేలిపారు. విచ్చలవిడి గా పురుగుమందులు వినియోగం వలన వచ్చే అనర్థాలను వివరించారు.పొగాకు పంట లో ఉత్తమ యాజమాన్య పద్ధతులనుపాటించాలని తెలిపారు. బోర్డు వారు సిఫారసు చేసిన పురుగు మందులనే ఉపయోగించాలని తెలిపారు.రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగంలో తగు జాగ్రత్తలను పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరోట్ట ఎరువులు వినియోగించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పొగాకుబోర్డువేలంనిర్వహణాధికారి వి.శివకుమార్ ది గ్రేట్ పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి సారు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా...** మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం మంగళకుంట గ్రామానికి చెందిన తంగిరాల రాజేష్ అనే యువకుడికి పింఛన్ రావడం లేదని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ రాజబాబు కి తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.....



## దూబగుంటలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### యువతను క్రీడల వైపు మళ్లించడమే లక్ష్యం టోర్నమెంట్‌ను ప్రారంభించిన.. ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు



**పామూరు, జనవరి 5, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని దూబగుంట గ్రామంలో దూబగుంట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాస్, పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాల నుండి దూరంగా ఉంచి క్రీడల వైపు మళ్లించడంలో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ పార్టీ దోబగుంట గ్రామ అధ్యక్షుడు దయిండే శివశంకర్, కావేరి రసూల్, అడుసుమల్ల ప్రభాకర్ ,బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ రహీముల్లా, పోతురాజు వెంకట్రావు, ఉడుమల ప్రభాకర్ రెడ్డి, ఇతర నాయకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగడానికి చంద్రబాబే కారణమన్న భూమన



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 05** చంద్రబాబుపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు.

3లో

## బుడంగుంటలో రూ.89.03 లక్షల పైపు లైన్ పనులకు శంకుస్థాపన!

### ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్లమల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** ,,పట్టణంలోని 17వ వార్డు బుడంగుంటలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.89 లక్షల 03 వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పైపు లైన్ పనులకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారంఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కుస్థానిక నాయకులు, వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని బ్రహ్మంగారి గుడి, పోలేరమ్మ గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలను నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షంచారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,"బుడంగుంట ప్రాంత ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పైపు లైన్ పనుల లక్ష్యం. అభివృద్ధి పనులు పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం" అని తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించి, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటాననీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు , మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్,డి.ఈ సాయికుమార్, కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,సోమశిల మాజీ చైర్మన్ కల్లగుంట మధుబాబు నాయుడు, 17వ వార్డు టిడిపి ఇంచార్జ్ పులిమి విజయ భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ పులిమి రామిరెడ్డి,నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు,కోణం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నంబూరు కొండారెడ్డి,వార్డు అధ్యక్షుడు పులిమి మోహన కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు బాలకృష్ణ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో గ్రామసభ స్పెస్







**క్రైమ్ కౌంటర్ న్యూస్ .... మార్కాపురం జిల్లా....** కంభం గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామపంచాయతీ 2026, వికసిత్ భారత్ , జి రామ్ జి, మరియు జల సురక్ష అంశాలపై గ్రామ సభను ఘనంగా నిర్వహించిన అధికారులు.ఈ గ్రామసభకు కంభం గ్రామ సర్పంచ్ పల్నాటి.బోడెయ్య అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం2 కార్యదర్శి షేక్.ఖాదర్ వలి, కంభం సచివాలయం 4 (అర్బన్ కాలనీ) కార్యదర్శి నరసింహ పాల్గొని ప్రజా ప్రతినిధులకు, ఉన్నత అధికారులకు ఉపాధి హామీ పథకం సమగ్ర వివరాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీడీవో,కంభం గ్రామ ాణా, ఎంపీటీసీ సభ్యులు,వార్డు సభ్యులు,పలు శాఖల అధికారులు, సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.....

# 2027లో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు - మంత్రి నారాయణ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చేఏడాది జరుగుతాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పట్టణంలో సోమవారం ఆకస్మిక పర్యటనకు వచ్చారు

ఆయనతో పాటు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఎంఐజిలేఅవుట్, స్విమ్మింగ్ ఫూల్, టిడ్కో కాలనీని పరిశీలించారు. అక్కడ నివాసం ఉండే వారితో మాట్లాడారు. ఇళ్ల లోపలికి వెళ్లి చూశారు. అంతకుముందు పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతున్న డివైడర్ పనులను పరిశీలించారు.మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా జనగణన జరగబోతోంది. అందువల్ల పునర్విభజనకు అవకాశం ఉండదన్నారు. ఏడాది కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడం కుదరదు. వచ్చే ఏడాది ఎన్నికలను జరుపుతామని చెప్పారు.కందుకూరు ఈసారి నాకు కొత్తగా కనిపిస్తోందనీ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులు బాగున్నాయనీ పేర్కొన్నారు. వీధులు ముచ్చటగా ఉన్నాయనీ నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ, అభివృద్ధిలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నాననీ తెలియజేశారు

ముఖ్యమంత్రి ప్రకటించిన 50 కోట్లలో, ఇప్పటికే 20 కోట్లు విడుదల చేశాం. మిగిలిన 30 కోట్లు త్వరలో విడుదల చేస్తాం. కందుకూరు పట్టణ అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ అన్నారు. జిల్లా మారినప్పటికీ, కందుకూరు మాత్రం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (నుడా) పరిధిలోనే ఉంటుందను నిధులు నుడా నుంచే వస్తాయనీ తెలిపారు

స్థానికంగా ఎంఐజిలేఅవుట్ పనులు పెండింగ్ లో ఉండగా, మా ప్రభుత్వం వచ్చాక టెండర్ క్యాన్సిల్ చేసి, మళ్లీ టెండర్లు పిలిచిఅన్నారు.సబ్ డివిజన్ సరిగా చెయ్యకపోవటంవల్ల, ఎంఐజి లేఅవుట్ మొత్తం దేవాదాయ శాఖ భూమిగా గతంలో నమోదయింది. ఇటీవల ఆ భూమిని నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించామని వివరించారు. సమస్యలన్నీ పూర్తయ్యాయి కాబట్టి లేఔట్ పనులు త్వరలోనే మొదలవుతాయనీ పేర్కొన్నారు.జగన్ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 7 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోగా, ఐదేళ్లలో కనీసం 50 వేలుకూడా పూర్తి చేయలేకపోయారనీకూటమి ప్రభుత్వంలో ఈ ఏడాది జూన్ నాటికి 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలని నిర్ణయించామని హామీ ఇచ్చారనీ అన్నారు.

కందుకూరులోని టిడ్కో కాలనీవాసులు కొన్ని సమస్యలు నా దృష్టికి తెచ్చారనీ కాలనీకి వచ్చే రోడ్డు త్వరలో కొత్త రోడ్డుగా మారబోతోందనీ తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. కాలనీలో గుడి నిర్మాణానికి టీటీడీ రూ25 లక్షలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందనీ అందుకు ప్రతిపాదన పంపాలని ఆయనకు సూచిస్తున్నాననీ చెప్పారు. తాగునీటి కోసం మరికొన్ని కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నాననీ వివరించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరులో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందంటే అందుకు మంత్రి నారాయణ సహాయ సహకారాలే కారణం అని చెప్పారు.మున్సిపాలిటీ ఏర్పడిన 40 సంవత్సరాల నుంచి అభివృద్ధి పెద్దగా జరగలేదనీ,త్వరలో మరో 30 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు జరగబోతున్నాయనీ చెప్పారు. ఎంఐజి లేఅవుట్ భూమిని, నిషేధిత భూములు జాబితా నుంచి తొలగించడానికి ఆయన ఎంతో కృషి చేశారనీ అ న్నారు.లేఅవుట్ ను అభివృద్ధి చేశాక వచ్చే ఆదాయాన్ని, మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయిస్తామని చెప్పటం చాలా సంతోషం అన్నారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు వచ్చిన మంత్రి నారాయణకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.

# మార్కాపురం జిల్లాలో తొలిసారిగా ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం:

**జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.**

**బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం.**

**కొత్త జిల్లాలో ప్రజల సమస్యలకు మరింత చేరువైన పోలీస్ సేవలు**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికం కార్యక్రమంకు 48 ఫిర్యాదులు**













**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** నూతనంగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో, జిల్లా పోలీస్ కార్యాలయం, మార్కాపురంలో సోమవారం జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారిగా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ గారు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు, మహిళల సమస్యలు, ఆర్థిక/భూ వివాదలకు సంబంధించిన పిర్యాదులు, గ్రామస్థాయిలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజలు ఎస్పీ , దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులకు న్యాయం జరిగే విధంగా, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ , అన్నారు. అందిన ప్రతి ఒక్క ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను బట్టి వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ , ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. కొత్తగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం జరిగింది. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, జిల్లా కేంద్రంలోనే తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు వినిపించే అవకాశం లభించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను భయపడకుండా నేరుగా తెలియజేయవచ్చని,ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలమని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పొదిలి సీఐ రాజేష్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు....

# పదవ తరగతి విద్యార్థులకు రూ.2 లక్షల నిధులతో పుస్తకాలు అందజేత..

## ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్







**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం కందుకూరు డివిజన్, నెల్లూరు జిల్లా విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కంచర్ల శ్రీకాంత్ కందుకూరు డివిజన్ లోని ఆయా ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, 10వ తరగతి చదువుచున్న సుమారు 1600 మంది విద్యార్థులకు, రూ. 2,00,000లు తన సొంత నిధులతో కంచర్ల రామయ్య జ్ఞాపకార్థం కంచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయ దీపిక పుస్తకాలను పదో తరగతి స్టడీ మెటీరియల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ డా.కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ2025 – 26 విద్యా సంవత్సరానికి కందుకూరు డివిజన్లోని 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించి కందుకూరు డివిజన్ కు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షంచారు. రానున్న రోజుల్లో మన ప్రాంత విద్యార్థుల కోసం తన వంతుగా ఇటువంటి ఏ అవసరం వచ్చినా సహాయం చేసేందుకు కంచర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉప విద్యాశాఖ అధికారి పి.నరసింహా రావు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కంచర్ల ఫౌండేషన్ వారు కందుకూరు నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులకు విజయదీపిక పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందదాయకం అని, కష్టపడి చదివి కందుకూరు డివిజన్ కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులను కోరారు .ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్ వారి సోదరులు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్ కు, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి డైరెక్టర్ పోకూరి రాంబాబులకు కృతజ్ఞతలను తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ఎం ఈ ఓ లు ఎం.ఎస్. శర్మ, .సుబ్బారెడ్డి , స్థానిక బాలికలపాఠశాల హెచ్ఎం ద్వారకా రాణి, మాధవరావు, కమలకుమార్ , ఉలవపాడు ఎం ఈ ఓ పీవీరత్నం, డివిజన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఏపీలోని రైతులందరికీ కూటమి సర్కార్ గుడ్‌న్యూస్..

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 05** అన్నదాత సుఖీభవ ఉ పీఎం కిసాన్ పథకం డబ్బుల కోసం ఏపీ రైతులు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు నిధులు జమ అవుతాయా? అని వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే పంట సీజన్ మొదలు కావడంతో డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు గుడ్‌న్యూస్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ఉ పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్లో ఎప్పుడు జమ అవుతాయనేది చెప్పేశారు. ఫిబ్రవరిలో రైతుల అకౌంట్లో నిధులు జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలలో రూ.6 వేలు రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే 2 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.14 వేల చొప్పున జమ చేసినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

ఉల్లి రైతులకు పంట నష్టపరిహారం కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం డబ్బులు జమ చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 37,752 మంది రైతులకు ఈ నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. హెక్టారుకు రూ.50,000 చొప్పున జమ చేశామని, మొత్తం రూ.128.33 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు జమ చేయనుందని తెలుస్తోంది. ఆ నిధులతో పాటే ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయనుంది. పీఎం కిసాన్ పథకంతో కలిపి అన్నదాత సుఖీభవ పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. దీంతో పీఎం కిసాన్ నిధుల విడుదల సమయంలోనే వీటిని జమ చేస్తోంది.

అన్నదాత సుఖీభవ పథకం అటు మంత్రి ఆనం రామనారాయణెడ్డి రెడ్డి ఫిబ్రవరిలో అన్నదాత సుఖీభవ డబ్బులను జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో ఫిబ్రవరిలో ఖాతాల్లోకి నిధులు విడుదల చేసే అవకాశం ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం



చేశారు. తమ పెట్టుబడి కోసం డబ్బులు అందుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా అన్నదాత సుఖీభవ పథకం తరపున ఏడాదికి రూ.20 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. వీటిని మూడు విడతలుగా ఇస్తోంది. తొలి రెండు విడతల్లో రూ.7 వేలు, మూడో విడతలో రూ.6 వేలు అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తోంది. రేషన్ కార్డు, 5 ఎకరాల్లోపు పోలం ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తింపచేస్తోంది. అలాగే కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం కూడా లబ్ది పొందే అవకాశముంది. గ్రామ సచివాలయాల ద్వారా ఈ పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే దరఖాస్తు స్టేటస్‌ను అన్నదాత సుఖీభవ వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగడానికి చంద్రబాబే కారణమన్న భూమన

రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోవడానికి కారణం చంద్రబాబే అని ఆయన అన్నారు. సీమకు కూటమి ప్రభుత్వం ఎంత అన్యాయం చేస్తోందో తెలంగాణ అసెంబ్లీ వేదికగా వెల్లడయిందని చెప్పారు. రాయలసీమను చంద్రబాబు తాకట్టు పెట్టారని భూమన మండిపడ్డారు. తెలంగాణ సీఎం రేవంత్ ప్రయోజనాల కోసం చంద్రబాబు సీమ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో రూ. 7 వేల కోట్లతో జగన్ పనులను ప్రారంభించారని తెలిపారు. రాయలసీమకు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో చేశారని చెప్పారు. గాలేరు–నగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా భూములను సస్యశ్యామలం చేశారని చెప్పారు. వైఎస్ వారసుడిగా జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించారని తెలిపారు. చంద్రబాబు రాయలసీమ వాసిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష



క్రైమ్ కౌంటర్ న్యూస్...... మార్కాపురం జిల్లా..... అర్ధవీడు మండలం ఎస్.ఐ శివానాంచారయ్య అర్ధవీడులో డ్రంక్ అండ్ డ్రైవ్ కండక్ట్ చేయగా ఆ కేసులలోని ఆటో డ్రైవర్ని ప్రవేశపెట్టగా అతనికి 27 రోజులు జైలు శిక్ష, 10,000/- జరిమానా అలాగే మరో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు గాను వారి ఇరువురికి 10,000 జరిమానా మరియు 105 రోజుల జైలు శిక్షను గిద్దలూరుూాజీఖీజవీ, కోర్ట్ జడ్జి భరత్ చంద్ర శిక్షను అమలు పరిచినారు....

## పీపీపీ విధానం భోగాపురం ఎయిర్‌పోర్టుపై వైసీపీది క్రెడిట్ చోరీ యత్నమని ధ్వజం

క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 05 దేశంలోకి వచ్చిన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అదే సమయంలో, గత వైసీపీ ప్రభుత్వం సంక్షమం పేరుతో రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షభంలోకి నెట్టిందని, కాగ్ నివేదిక ఈ అక్రమాలను బట్టబయలు చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతోనే ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని తెలిపారు.గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను జగన్ ఓసారి చదువుకోవాలని వెంకట్రావు హితవు పలికారు. ఁసీఎఫ్ఎంఎస్‌లో డూప్లికేట్ బిల్లులను గుర్తించే వ్యవస్థ లేకపోవడంతో 1,41,917 బిల్లులకు అదనంగా రూ.968 కోట్లు చెల్లించారు. ఎలాంటి లిమిట్ చెక్ లేకుండా 2,545 మందికి అనధికారికంగా పెన్షన్లు చెల్లించి రూ.218.15 కోట్ల నష్టం చేకూర్చారు. పీడీ అకౌంట్ల నుంచి అధికారులకు తెలియకుండానే రూ.71,568 కోట్లు లాప్స్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.13,899 కోట్ల నుంచి రూ.43,487 కోట్లకు, ఆర్థిక లోటు రూ.52,508 కోట్లకు పెరిగిందని కాగ్ తేల్చింది. అప్పులు తెచ్చి అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.7,244 కోట్లే. దీనిపై జగన్ సమాధానం చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న వైసీపీపై ఆయన మండిపడ్డారు. దేశంలోని పంజాబ్, బెంగాల్, యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాలు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, ఇక్కడ మాత్రం వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టే బదులు, సలహాదారులకు రూ.680 కోట్లు పెట్టే బదులు రెండు మెడికల్ కాలేజీలు పూర్తి చేయొచ్చు. పీపీపీ విధానంపై నాతో బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇక భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని, ఐదేళ్లు నిర్మాణాన్ని గాలికి వదిలేసి ఇప్పుడు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతోనే పనులు వేగవంతమై ట్రయల్ రన్ విజయవంతమైందని ఆయన స్పష్టం చేశారు.బ్యాంక్ ఆఫ్ బరోడా-సీఎంఈఐ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, గడిచిన 9 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 25.3 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత శ్రమ వల్లే ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. మా హయాంలో గన్నవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అశోక్ లే ల్యాండ్ కంపెనీ, వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఉత్పత్తి ప్రారంభించలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం రాగానే విశ్వాసంతో ఉత్పత్తి మొదలుపెట్టింది. మేధా టవర్స్‌లో మంత్రి లోకేశ్ మరిన్ని ఐటీ కంపెనీలను ప్రారంభించారు. కానీ, రాష్ట్రానికి మంచి జరగడం వైసీపీకి ఇష్టం లేదు అని ఆయన అన్నారు.



## 18 నెలల్లో 862 మందికి రూ.7.26 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ ఉ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి కంచర్లమల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,నియోజకవర్గంలో వివిధ వ్యాధుల చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 64 మంది లబ్ధిదారులకు రూ.38,68,372 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఇప్పటివరకు కావలి నియోజకవర్గం నుంచి వచ్చిన 1218 దరఖాస్తుల్లో 862 మందికి రూ.7,26,43,349 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశాం. సీఎం సహాయ నిధి పంపిణీలో రాష్ట్రంలో కావలి నియోజకవర్గం మూడో స్థానంలో నిలిచింది" అని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య సహాయంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు."రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా, సీఎం ఇచ్చిన హామీల కంటే ఎక్కువ సంక్షమ పథకాలను అమలు చేస్తున్నారు" అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.వైసీపీ పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచి, ప్రజలపై రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని ఆరోపించారు."ఎవరు చేయని లూటీని మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేశారు" అని విమర్శించారు.ఒక్క విద్యుత్ శాఖలోనే రూ.1 కోటి 29 లక్షల నష్టం జరిగిందని తెలిపారు.ఉమ్మడి ప్రభుత్వం పాలనలో విద్యుత్ అన్ని విధాలా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ యూనిట్లు, బీసీలకు సోలార్ కోసం రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు.కావలి నియోజకవర్గంలో




ఇప్పటికే 9 వేల ఇళ్లను సోలార్ పథకానికి గుర్తింపు చేశామని వెల్లడించారు. ప్రతి ఇంటికి సోలార్ అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని అన్నారు."రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ చెక్కులు అందజేస్తున్నాం" అని చేశారు..టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బోగోలు మండల టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, సోమశిల మాజీ చైర్మన్ కండ్లగుంట్ల మధుబాబు నాయుడు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పబ్బా సాయి, టిడిపి సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావులూరి దేవకుమార్, కావలి రూరల్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కావలి ఏఎంసీ డైరెక్టర్ లేల్లపల్లి సుధీర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు పుట్టా సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్పష్టమైన భూహక్కులు కల్పించడమే కూటమి లక్ష్యం..

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





పామూరు,జనవరి 5, క్రైం కౌంటర్ రైతులకు భూ వివాదాల్లేకుండా స్పష్టమైన భూహక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం పామూరు మండలం చింతలపాలెం సచివాలయం పరిధిలోని మోట్రావులపాడు గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పాసు పుస్తకాల ద్వారా బ్యాంకులలో క్రాప్ లోన్ లను పొందవచ్చన్నారు. సర్వే రాళ్లపై గత ప్రభుత్వంలో వారి ఫోటోలు, పాస్ పుస్తకాల్లో వారి ఫోటోలు వేసుకొని రైతులను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పాసుపుస్తకాలను రద్దుచేసి,రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అనంతరం పాసు పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ వాసుదేవరావు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పామూరు సింగల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, కావేరి రసూల్, పోక నాయుడు బాబు, మెడబలిమి వెంకట్రావు, అధికారులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్.. అచ్చెన్నాయుడు ఫైర్

క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, జనవరి 5: వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు మంత్రి అచ్చెన్నాయుడు . రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా ఏపీ మంత్రులు సమాధానం ఇచ్చారు. వైసీపీ, సాక్ష మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై దుయ్యబట్టారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. 2020లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని తేల్చిచెప్పారు. వైసీపీ హయాంలోనే ఎవరో ఎన్జీటీకి వెళ్తే స్టే ఇచ్చిందని ప్రశ్నించారు. ఈరోజు తాము ఆపామంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం వారు మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వాస్తవాలను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగినట్లుగా ఒక్క ఆధారమైన చూపించాలని సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తమకు ఉన్న రిలేషన్ వేరని, ఏపీ ప్రయోజనాలు వేరని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఏపీ ప్రయోజనాలను తాము ఎప్పుడూ పణంగా పెట్టమని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు.రాయలసీమ ద్రోహి ఎవరనే విషయం



ప్రజలంతా తెలుసుకున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. జగన్ రాయలసీమకు చేసిన ద్రోహం గురించి ప్రజలు తెలుసుకునే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. జగన్ రాయలసీమ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. జగన్ రాయలసీమకు అన్యాయం చేయడంతోనే కూటమికి అక్కడ ఎక్కువగా సీట్లు వచ్చాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

క్రైం కౌంటర్ న్యూస్ : ఎమ్మిగనూరులోని శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. సాయంత్రం జరిగే రథోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షంచారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# సినిమా



## ఏమీ లేనప్పుడు ఆ వ్యక్తి కడుపు నింపిన చిరంజీవి..

సీనియర్ నటుడు నాజర్ గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో తన సుదీర్ఘ అనుబంధాన్ని, అరుదైన స్నేహాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీలోకి ప్రవేశించక ముందు హోటల్ ఉద్యోగిగా ఉన్నప్పుడు చిరంజీవితో జరిగిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చెన్నై ఫిల్మ్ ఛాంబర్ సమీపంలో ఒక షూటింగ్ జరుగుతున్న సమయంలో, నాజర్ తన సైకిల్‌పై వెళ్తూ చిరంజీవిని చూశారట. చిరంజీవి గతంలో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న పరిచయంతో ఆయన్ని గుర్తించి.. "నాజర్, ఏం చేస్తున్నావు?" అని ఆత్మీయంగా వాకబు చేశారట. నాజర్ తాను హోటల్లో పనిచేస్తున్నానని చెప్పగా, చిరంజీవి ఆశ్చర్యపోయి, "ఇంత మంచి నటుడివి నువ్వు హోటల్లో ఎందుకు పనిచేస్తావు? రా, నేను రికమెండ్ చేస్తాను" అని మరుసటి రోజు కలవమని ఆహ్వానించారు. అయితే, ఆ సమయంలో నాజర్‌కు సినిమా రంగంపై పెద్దగా నమ్మకం లేదు. నెలకు జీతం వచ్చే హోటల్ ఉద్యోగమే సురక్షతమని, సినిమా ఎప్పుడు వస్తుందో, ఎలా నిలబడాలో తెలియదని ఆయన భావించారు. అందుకే చిరంజీవి పిలిచినా వెళ్లలేదు. ఆ తర్వాత చిరంజీవి ఒక పెద్ద స్టార్‌గా ఎదిగారు. నాజర్ కూడా బాలచందర్ గారి సినిమాలతో మెల్లగా క్యారెక్టర్ యాక్టర్‌గా, విలన్‌గా మారారు.

అయితే ఇన్నేళ్ల ఇద్దరి ఫిల్మ్ జర్నీలో ఖైదీ నెంబర్ 150 సినిమా సమయంలో మళ్లీ వారిద్దరికీ నటించే అవకాశం వచ్చింది. నాజర్ మాట్లాడుతూ.. "నేను వెళ్లి నాకు వేషం ఇయ్యి అని అడగను. చిరంజీవికి కూడా నా మనస్తత్వం తెలుసు. మా స్నేహం చాలా ఆత్మగౌరవంతో కూడుకుంది. ఒకరినొకరు ఏమీ ఆశించలేదు" అని అన్నారు. చిరంజీవి ఖైదీ నెంబర్ 150 లో చిన్న పాత్ర చేశానని.. ఆ సమయంలో తాము ఇద్దరం మాట్లాడుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నట్లు నాజర్ తెలియజేశారు. "నాజర్ మనం కలిసి నటించేందుకు చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇది పెద్ద పాత్ర కాకపోవచ్చు. కానీ ఇలాఎందుకు జరిగిందో నాకు తెలియదు. నీ మనస్తత్వం నాకు తెలుసు. నేను ఎవరికైనా సిఫారసు చేస్తే నీకు నచ్చదు" అని చిరంజీవి చెప్పినప్పుడు తమ కళ్లల్లో నీళ్లు తిరిగాయని నాజర్ గుర్తు చేసుకున్నారు. తమ మధ్య ఎప్పుడూ స్వార్థం లేదని, కేవలం స్నేహం మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు.అత్యంత హృద్యమైన సంఘటన ఏమిటంటే.. నాజర్ అప్పట్లో చెన్నైకి 60 కి.మీ దూరంలో ఉన్న జంగల్ పట్నం నుంచి రైలులో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చేవారట. ఉదయం ఆరు గంటలకు బయలుదేరాల్సి ఉండటంతో, ఆయన తల్లి అన్నం మాత్రమే వండి లంచ్ బాక్స్‌లో ఇచ్చేవారు. ఒకరోజు నాజర్ కేవలం అన్నం మాత్రమే తింటుండగా చిరంజీవి చూశారు. వెంటనే.. "నిన్ను చంపేస్తాను. మళ్లీ రేపటి నుంచి మీ అమ్మతో వంట చేయించకు. రేపటి నుంచి నువ్వు మాతోనే తినాలి" అని చిరంజీవి పట్టుబట్టారట. "లేదు, మీరు సాంబారు ఇస్తే చాలు" అని నాజర్ అనగా, "మేము ఏడుగురం తింటున్నాం, నువ్వు మాలో ఒకడివి?" అని చిరంజీవి అన్నారట. ఆ రోజు నుంచి చిరంజీవి తనతో పాటు భోజనం చేయించారని, ఆ దయను ఎప్పటికీ మర్చిపోలేనని నాజర్ తెలిపారు. చిరంజీవి రాజకీయాల్లోకి వెళ్లినా, పెద్ద స్టారైనా తనకు చిరంజీవి అంటే ఆ రోజుల్లో చూపిన దయగల స్నేహితుడిగానే గుర్తున్నారని నాజర్ వివరించారు. ఒకరోజు చిరంజీవితో గడిపిన సమయం వంద సినిమాలతో సమానం అని ఆ వ్యాఖ్యానించడం విశేషం.





## చలికాలం చిలగడదుంప తింటే ఇన్ని లాభాలా..?

చిలగడదుంప ఫైబర్, విటమిన్లు పొటాషియం, మాంగనీస్ వంటివి వాటికి అద్భుతమైన మూలం. దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్లు కూడా వీటిలో ఉన్నాయి. అదనంగా, చిలగడదుంపలు సాధారణ బంగాళాదుంపల కంటే తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. వీటిని తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. చిలగడదుంపలలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి. బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చిలగడదుంపలలో బీటా-కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి.

చిలగడదుంపలలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది ముఖ్యంగా దృష్టి లోపంతో వ్యవహరించేటప్పుడు ఆరోగ్యకరమైన కళ్ళను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి, జీర్ణక్రియను మరింత సమర్థవంతంగా చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను కూడా వీటిలో కలిగి ఉంటుంది.

చిలగడదుంపలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. చిలగడదుంపలలో ఉండే అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటు స్థాయిలను నియంత్రించడం ద్వారా, స్ట్రోక్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి సహాయపడుతుంది.



## ఈ నల్లటి విత్తనాలు మైగ్రేన్ నొప్పికి రామబాణం..!

మైగ్రేన్ అనేది భరించలేని తలనొప్పికి కారణమయ్యే తీవ్రమైన పరిస్థితి. ఈ నొప్పి కొన్ని నిమిషాల నుండి రోజుల వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు మైగ్రేన్‌తో బాధపడుతున్నారు. కొన్నిసార్లు, ఈ పరిస్థితి చాలా తీవ్రంగా మారుతుంది. ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. వైద్యులు మైగ్రేన్‌లను నియంత్రించడానికి మందులు సూచిస్తారు. కానీ, అనేక దేశీయ పదార్థాలు మైగ్రేన్ నుంచి ఉపశమనం కలిగిస్తాయని మీకు తెలుసా..?

ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, శీతాకాలంలో నల్ల మిరియాలను తినడం వల్ల మైగ్రేన్ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. మైగ్రేన్‌లు తలలోనే కాకుండా శరీరం అంతటా తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. శరీరంలోని నరాలు సంకోచించినప్పుడు ఈ నొప్పి వస్తుంది. తలలో ఒక భాగంలో ప్రారంభమై, నొప్పి మెడ, భుజాలు, వీపు, చేతులకు వ్యాపిస్తుంది. మైగ్రేన్ నొప్పి కొన్నిసార్లు చాలా తీవ్రంగా ఉంటుంది. అది ప్రారంభమైన తర్వాత, దానిని నియంత్రించడం కష్టమవుతుంది. అటువంటి సందర్భాలలో నొప్పి ప్రారంభానికి ముందు నల్ల మిరియాలు తినడం వల్ల శీతాకాలంలో ఈ నొప్పిని నివారించవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

ఆయుర్వేద వైద్యుల ప్రకారం.. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. నల్ల మిరియాలలో వేడెక్కే ప్రభావం ఉంటుంది. ఇది చల్లని వాతావరణంలో మైగ్రేన్ నొప్పి రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మైగ్రేన్ దాడి ప్రారంభమయ్యే ముందు నల్ల మిరియాలను తినడం వల్ల ఈ సమస్య రాకుండా నిరోధించవచ్చు. ఉపశమనం పొందడానికి రోగులు రెండు లేదా మూడు నల్ల మిరియాలను నోటిలో వేసుకుని నమలాలి. ఇది మైగ్రేన్ నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. అయితే, నల్ల మిరియాల నూనె వేడి చేసే ప్రభావాన్ని కలిగి ఉండే చాలా శక్తివంతమైన మసాలా, కాబట్టి దీనిని అధికంగా తినకూడదు.మిరియాలను అధికంగా తీసుకోవడం హానికరం. దీంతో ముక్కు నుంచి రక్తం కారుతుంది. అందువల్ల, రెండు లేదా మూడు కంటే ఎక్కువ మిరియాలను తినకూడదు. ఎవరైనా మైగ్రేన్‌తో బాధపడుతుంటే, వారు మిరియాల గురించి తమ వైద్యుడిని సంప్రదించాలి. మీ వైద్యుడు సూచించిన విధంగా మిరియాలను తీసుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు లభిస్తాయి. దుష్ప్రభావాల ప్రమాదం కూడా తగ్గుతుంది.

## కోహ్లీ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్..

టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌ను చూడాలని కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న అభిమానులకు ఒక చిన్న నిరాశ ఎదురైంది. విజయ్ హజారే ట్రోఫీలో వరుస ఇన్నింగ్స్‌లతో దుమ్మురేపుతున్న కోహ్లీ, తదుపరి మ్యాచ్‌కు దూరం కానున్నారు. కొత్త ఏడాదిలో కోహ్లీ నేరుగా న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లోనే మైదానంలోకి దిగే అవకాశం ఉంది. ఈ లోపు దేశవాళీ క్రికెట్‌లో ఆయన మరో మ్యాచ్ ఆడతారని ఆశించిన ఫ్యాన్స్‌కు తాజా వార్తలు నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయి.

మంగళవారం (జనవరి 6, 2026) రైల్వేస్ జట్టుతో ఢిల్లీ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడతారని మొదట వార్తలు వచ్చాయి. స్వయంగా డిడిసిఎ అధ్యక్షుడు రోహన్ జైట్లీ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. అయితే తాజా రిపోర్ట్స్ ప్రకారం కోహ్లీ ఈ మ్యాచ్ ఆడటం లేదు. గత రెండు మ్యాచ్‌ల్లో ఆంధ్రపై సెంచరీ (100o), గుజరాత్‌పై 77 పరుగులు చేసిన విరాట్, అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీ టీమ్ క్యాంప్‌ను వీడి ముంబైలోని తన ఇంటికి చేరుకున్నట్లు తెలుస్తోంది. వన్డే సిరీస్ ముందు కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఒకవైపు కోహ్లీ అందుబాటులో లేకపోయినా, రేపు జరగనున్న ఇతర విజయ్ హజారే మ్యాచ్‌లలో టీమిండియా స్టార్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ యాక్షన్‌లోకి దిగుతున్నారు. అనారోగ్యం కారణంగా గత మ్యాచ్‌కు దూరమైన పంజాబ్ స్టార్ గిల్, గోవాతో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నారు. మరోవైపు, మూడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత వెన్ను గాయం నుంచి కోలుకున్న శ్రేయస్ అయ్యర్ ముంబై జట్టు పగ్గాలను చేపట్టనున్నారు. హిమాచల్ ప్రదేశ్‌తో జరిగే ఈ మ్యాచ్ అయ్యర్‌కు చాలా కీలకం. ఇందులో అతను ఫిట్‌గా ఉన్నట్లు నిరూపించుకుంటేనే న్యూజిలాండ్ సిరీస్‌లో ఆడేందుకు లైన్ క్లియర్ అవుతుంది.

విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో కేవలం తన ఫామ్ పదును చూసుకోవడానికి మాత్రమే ఆడారు. సుమారు 15 ఏళ్ల తర్వాత దేశవాళీ వన్డే టోర్నీలో ఆడిన ఆయన, తానెందుకు కింగ్ అనిపించుకుంటారో బ్యాట్‌తో నిరూపించారు. ఇప్పుడు ఆయన పూర్తి ఫోకస్ న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌పైనే ఉంది. ఈ సిరీస్ ద్వారా 2027 వరల్డ్ కప్ సన్నాహకాలను కోహ్లీ ఘనంగా ప్రారంభించాలని భావిస్తున్నారు. అప్పటివరకు కోహ్లీ మైదానంలో కనిపించకపోయినా, నెట్స్‌లో మాత్రం కఠినంగా శ్రమిస్తూనే ఉంటారు.



## ముంబై జట్టుకు కొత్త కెప్టెన్

టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఎట్టకేలకు మైదానంలోకి అడుగుపెట్టడమే కాదు, రాగానే పవర్ ఫుల్ బాధ్యతను భుజాన వేసుకున్నాడు. గాయం కారణంగా గత కొంతకాలంగా ఆటకు దూరమైన అయ్యర్, ఇప్పుడు ముంబై జట్టు పగ్గాలను చేపట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జరగనున్న తదుపరి మ్యాచ్‌లలో ముంబై టీమ్‌కు అతను_ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ముంబై రెగ్యులర్_ప్టెన్ శార్దూల్ ఠాకూర్ గాయపడటంతో అయ్యర్‌కు ఈ అవకాశం దక్కింది.

నిజానికి విజయ్ హజారే ట్రోఫీలో ముంబై జట్టును శార్దూల్ ఠాకూర్ నడిపిస్తున్నాడు. అయితే దురదృష్టవశాత్తూ అతనికి కాలి పిక్క గాయమైంది. దీంతో తదుపరి రెండు మ్యాచ్‌లకు శార్దూల్ అందుబాటులో ఉండటం లేదు. ఇదే సమయంలో జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయస్ అయ్యర్‌కు మేనేజ్మెంట్_ప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. జనవరి 6న హిమాచల్ ప్రదేశ్‌తో జరగనున్న మ్యాచ్‌తో అయ్యర్_ప్టెన్సీ ఇన్నింగ్స్ మొదలుకానుంది.

శ్రేయస్ అయ్యర్ కేవలం ఈ మ్యాచ్‌లలో ఆడటమే కాదు, తన ఫిట్‌నెస్‌ను కూడా నిరూపించుకోవాలి. న్యూజిలాండ్ తో జరగనున్న వన్డే సిరీస్ కోసం అయ్యర్‌ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. కానీ, అతను పూర్తిగా కోలుకున్నాడా లేదా అన్నది ఈ దేశవాళీ మ్యాచ్‌లలోనే తేలనుంది. ఇక్కడ గనుక అతను ఇబ్బంది పడితే కివీస్ సిరీస్ నుంచి తప్పుకోవాల్సి వస్తుంది. అందుకే సెలెక్టర్లు ఈ మ్యాచ్‌ను ఒ ఫిట్‌నెస్ టెస్ట్?గా పరిగణిస్తున్నారు.

అయ్యర్ లేని సమయంలో రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు వన్డేల్లో సెంచరీలతో అదరగొడుతున్నారు. జట్టులో స్థానం కోసం విపరీతమైన పోటీ నెలకొంది. శ్రేయస్ అయ్యర్‌కు విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన రికార్డు ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com